గంజాయి ప్యాకెట్లను మీడియాకు చూపిస్తున్న రైల్వే పోలీసులు

ఒడిశా నుంచి మహారాష్ట్రకు..

గంజాయి ప్యాకెట్లతో పట్టుబడిన మహిళ.. పరారీలో మరొకరు

మారేడ్‌పల్లి, జనవరి 18: ఒడిశా నుంచి మహారాష్ట్రకు రైలులో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఓ మహిళను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశాకు చెందిన శిల్పానాయక్..అక్కడి మోహన ప్రాంతానికి రాజీవ్ నాయక్‌తో కలిసి ఈ నెల 16న అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి వద్ద 46 కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. పలాస స్టేషన్‌లో ఫలక్‌నుమా రైలు ఎక్కారు. 17న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముంబైకి వెళ్లేందుకు దేవగిరి ఎక్స్‌ప్రెస్ కోసం వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ నాయక్ భోజనం చేసి వస్తానంటూ.. వెళ్లిపోగా, శిల్పానాయక్ అనుమానాస్పదంగా కనిపించడంతో రైల్వే పోలీసులు ఆమె వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీ చేశారు. గంజాయి ప్యాకెట్లు గుర్తించి.. అదుపులోకి తీసుకున్నారు. రాజీవ్ నాయక్ పరారీలో ఉన్నాడు.

పలు రైళ్ల పునరుద్ధరణ..

సిటీబ్యూరో: రైల్వే నిర్వహణ, పలు కారణాల వల్ల రద్దు చేసిన పలు రైళ్లను పునరుద్ధరిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దాండ్ – నిజామాబాద్, నిజామాబాద్ – పండాపూర్ స్టేషన్ల మధ్య రెండు రైళ్లను పాత టైమ్ టేబుల్ ప్రకారం యధావిధిగా నడుపనున్నట్లు తెలిపారు. అలాగే, ధర్మాబాద్ – మన్మాడ్, ఔరంగాబాద్ – హైదరాబాద్, నాగర్‌సోల్ – నర్సాపూర్, ముంబై సీఎస్ ఎంటీ – నాందేడ్, నాందేడ్ – పుణె కాచిగూడ – నాగర్‌సోల్ స్టేషన్ల మధ్య నిలిచిపోయిన ఆరు రైళ్లను తిరిగి 20 నుంచి షెడ్యూల్ ప్రకారం నడిపించనున్నామని చెప్పారు.

20న యూఎస్‌ఏ అడ్మిషన్ డే

ఖైరతాబాద్: యూఎస్ఏ, కెనడా తదితర దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారి కోసం 20న యూఎస్ఏ అడ్మిషన్ డే పేరుతో ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు యూని ఎక్స్‌పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆపరేషన్ హెడ్ ఉమ తెలిపారు. సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఈ ఫెయిర్‌లో విదేశాల్లో వీసా, రిక్రూట్‌మెంట్స్, అడ్మిషన్స్, స్కాలర్‌షిప్స్, లాంగర్ స్టే బ్యాక్ తదితర అంశాలపై ఆయా దేశాల వర్సిటీ ప్రతినిధులతో నేరుగా విద్యార్థులు, తల్లిదండ్రులు చర్చించే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు.

పుటేజీ పరిశీలించి.. గుర్తించి..

'ఆప్టర్ 9' దాడి ఘటన .. 11 మంది నిందితుల అరెస్టు

బంజారాహిల్స్, జనవరి 18: బంజారాహిల్స్‌లోని ఆప్టర్ 9 పబ్‌లో సంక్రాంతి రోజున చోటు చేసుకున్న దాడి ఘటనలో 11 మంది నిందితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బహదూర్‌పుర సమీపంలోని కిషన్ బాగ్‌కు చెందిన షేక్ నవీద్(24)తో పాటు మరో ఐదు మంది స్నేహితులు సోమవారం రాత్రి బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని ఆప్టర్ 9 పబ్‌కు వచ్చారు. వారిలో అజర్ అనే యువకుడి పుట్టిన రోజు కావడంతో రాత్రి 11 గంటల ప్రాంతంలో అతడి ఫొటోను డిస్‌ప్లే చేసి.. మ్యూజిక్ ప్లే చేయాలని నవీద్ తదితరులు పబ్ డీజే ఆపరేటర్లను కోరారు. అక్కడే ఉన్న షోయబ్ అనే యువకుడు ఇందుకు అడ్డుచెప్పడంతో గొడవ ప్రారంభమైంది. తాము పబ్ సిబ్బందితో మాట్లాడుతుంటే మధ్యలో ఎందుకు వచ్చావంటూ.. నవీద్ స్నేహితులు షోయబ్‌పై దాడికి దిగారు. షోయబ్ స్నేహితులు, నవీద్ స్నేహితుల మధ్య గొడవ పెద్దది కావడంతో పబ్‌లోని బౌన్సర్లు నవీద్, అజర్ తదితరులను బయటకు పంపించారు. నవీద్ తమను మాత్రమే ఎందుకు బయటకు పంపించారంటూ బౌన్సర్లతో వాగ్వాదానికి దిగాడు. పబ్ లోపల ఉన్న షోయబ్ తదితరులు ఫోన్ చేయడంతో నందినగర్‌కు చెందిన పలువురు స్నేహితులు వచ్చి నవీద్, అజర్‌లపై దాడికి పాల్పడ్డారు. షోయబ్ స్నేహితుడైన ఇంతియాజ్ అజర్‌పై బీర్ బాటిల్‌తో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. నవీద్ కూడా గాయాలపాలయ్యాడు. బౌన్సర్లు, డీజే సిబ్బంది తమపై దాడి చేయడంతో పాటు స్నేహితుడు అజర్ మీద కత్తితో దాడి జరిగిందంటూ.. షేక్ నవీద్ అదే రోజు రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బౌన్సర్ల మీద హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే పబ్‌లో జరిగిన వాగ్వాదాన్ని గమనించి.. తాము వారిని బయటకు పంపించామని, తాము ఎవరిపై దాడి చేయలేదంటూ బౌన్సర్లు చెప్పారు. దీంతో పబ్ బయట ఉన్న సీసీ పుటేజీని పరిశీలించిన పోలీసులు అనుమానితులను గుర్తించారు. పబ్ లోపల గొడవ జరిగిన అనంతరం నందినగర్‌కు చెందిన సుమారు 15 మంది యువకులు అక్కడకు చేరుకుని దాడి చేశారని తేలింది. పబ్‌లో జరిగిన గొడవ సమయంలో డీజే ఆపరేటర్ పక్కన నిలబడిన షోయబ్ బ్లాక్ డ్రెస్ ధరించడంతో అతడు కూడా బౌన్సర్ అయి ఉంటాడని భావించిన బాధితులు.. ఫిర్యాదులో తమ మీద బౌన్సర్లతో పాటు డీజే ఆపరేటర్లు దాడి చేశారని పేర్కొన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అజర్, నవీద్‌పై దాడికి పాల్పడిన వారిని మహ్మద్ షోయబ్(23), మహ్మద్ ఇంతియాజ్(20), కుర్వ రఘువర్ధన్(21), బానోత్ రాజ్‌కుమార్(25), మంజర సాయికుమార్(25), అజిత్ సలుంకే(23), పీవీ రవితేజ (23), మహ్మద్ సల్మాన్ ఖాన్ (23), జకాతి సాయి ప్రకాశ్ (27), మున్నూరు సాయి (23), సబావత్ సాయికిరణ్ (21)లుగా గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో: విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించమని, సిబ్బంది సమస్యలు ఉంటే తనతో చెప్పాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడంలో ప్రతి పోలీస్ అధికారి ముందుండాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేసినట్లు హైదరాబాద్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో సీపీని కలిశారు. సిబ్బంది సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమంపై దృష్టి పెడుతామని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని కమిషనర్ సూచించారని శంకర్‌రెడ్డి వెల్లడించారు.

లైక్ చేస్తే..

బంజారాహిల్స్, జనవరి 18: షేర్‌చాట్‌లోని వీడియోలను లైక్ చేస్తే డబ్బులు సంపాదించవచ్చని ఓ గృహిణిని మోసం చేశారు సైబర్ నేరగాళ్లు. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఇన్‌కమ్‌టాక్స్ క్వార్టర్స్‌లో ఉంటున్న ఆవుల మౌనిక షేర్‌చాట్‌లో వీడియోలు లైక్ చేస్తే డబ్బులు వస్తాయని ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రకటన చూశారు. తొలుత కొన్ని వీడియోలకు లైక్ చేయడంతో రూ. 200 ఆమె అకౌంట్‌లోకి వచ్చాయి. మరింత ఎక్కువ డబ్బులు రావాలంటే.. కొంత పెట్టుబడి పెట్టాలని ఆశపెట్టడంతో ఆమె రూ. 42 వేలు పంపించి మోసపోయారు. బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగావకాశాలు

హయత్‌నగర్: ఈఎంఆర్ఐ – హెచ్‌ఈఆర్ఎస్ఎఫ్‌లో పైలట్స్, ఈఎంటీఎస్‌గా రంగారెడ్డి జిల్లాలో పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వసంత్, జిల్లా కో ఆర్డినేటర్ రమేశ్ గురువారం తెలిపారు. అభ్యర్థులు హయత్‌నగర్ 108 కార్యాలయంలో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. బీఎస్సీ (లైఫ్ సైన్స్), ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, బీ ఫార్మా కోర్సుల్లో ఉత్తీర్ణత కలిగిన వారు అర్హులని, పైలట్ కోసం ఎస్సెస్సీ ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్ లైసెన్స్ ఉండాలన్నారు.

మెట్రో స్టేషన్ వద్ద.. స్కూటీ చోరీ

ఖైరతాబాద్, జనవరి 18 : పార్క్ చేసి ఉన్న ద్విచక్రవాహనం చోరీకి గురైంది. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షేక్‌పేట ఓయూ కాలనీకి చెందిన మధుసూదన్ ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ నెల 13న పంజాగుట్ట మెట్రో స్టేషన్ వద్ద తన ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసి స్వస్థలమైన భద్రచలంకు వెళ్లాడు. తిరిగి బుధవారం సాయంత్రం నగరానికి చేరుకున్నాడు. మెట్రో స్టేషన్ వద్దకు వెళ్లి చూడగా, స్కూటీ కనిపించలేదు. దీంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్లు..వాటర్ ట్యాంకర్లు

- వివిధ వాహనాలపై ఆంక్షలు
- సైబరాబాద్ పరిధిలో నిర్దేశిత సమయాల్లో అమలు

సిటీబ్యూరో, జనవరి 18 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రోజు రోజుకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకుని భారీ వాహనాలపై ఆంక్షలు విధించడంతో పాటు కొన్ని నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నట్లు ట్రాఫిక్ డీసీపీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గచ్చిబౌలిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగించేందుకు కొన్ని ఆంక్షలు, నిబంధనలను అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా భారీ వాహనాల రాకపోకలపై పలు ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు.

ఆంక్షలు..

- భారీ వాహనాలు, మధ్య స్థాయి వాహనాలు (డీసీఎం, వాటర్ ట్యాంకర్లు, ఆర్ ఎంసీ, జేసీబీ, ట్రాక్టర్లు) ఉదయం 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు నిషేధం విధించారు. కన్‌స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ తదితర వాహనాలకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు రోడ్లపై నిషేధం విధించారు. అన్ని రకాల భారీ గూడ్స్, నెమ్మదిగా కదిలే వాహనాలకు పై ఓవర్లపై నిషేధం విధించారు.
- నిషేధిత సమయాల్లో పైన పేర్కొన్న వాహనాలు రాకపోకలు సాగిస్తే ఎంవీ చట్టం ప్రకారం మొదటిసారి జరిమానా విధిస్తామని, రెండోసారి ఉల్లంఘనకు పాల్పడితే వాహనాలను సీజ్ చేస్తామని డీసీపీ హెచ్చరించారు.
- మల్టీప్లెక్స్ థియేటర్, ఇతర వ్యాపార భవనాల నిర్వాహకులు సరైన పార్కింగ్ స్థలం లేకుండా వాహనాలను రోడ్లపై నిలిపితే వారికి నోటీసులు జారీచేయడంతో పాటు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.
- పాదాచారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కమిషనరేట్ పరిధిలో మొత్తం 55 పెలికాన్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశామని, వీటితో పాటు రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను, పెద్ద పెద్ద కూడళ్ల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను పాదాచారులు వినియోగించుకోవాలని సూచించారు.
- ఆటోడ్రైవర్లు, క్యాబ్‌డ్రైవర్లు, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్‌లు ధరించాలి.
- రాంగ్‌రూట్‌లో వాహనాలు నడిపి యాక్సిడెంట్‌లకు కారణమైతే సెక్షన్ 304 కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని, ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన వ్యాపారులు, ఇతరులపై చట్టప్రకారం చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

★LSS వాటర్ ప్రూఫింగ్: బాత్ రూమ్స్, రూఫ్స్, వాటర్ ట్యాంక్స్, సెల్లార్ గ్రౌటింగ్, బ్రిక్ వాల్స్, శ్లాబ్స్, ఏదైనా లీకేజీ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 9440374354. NT-319665

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

PLOT FOR SALE

★మేడిపల్లి పుల్ డెవలప్ కాలనీలో 320 గజాల ఈస్ట్ ఫేస్ ప్లాట్, 30, 40 ఫీట్ రోడ్లతో సేల్‌కు. నో బ్రోకర్స్. Ph: 7989823219. NT-319661

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (సంబిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899. NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567. NT-313196

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Chegunttta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★విల్లాస్ G+1తో స్విమ్మింగ్ పూల్ 1.5 Cr. & H.M.D.A. Sq.yd. 13,000/- & D.T.C.P. Sq.yd. 5,500/- & ఫామ్ ల్యాండ్ Sq.yd. 3,799/-, శాంతి. Cont: 9381489468. NT-319185

★ఆస్తిపరులంటే భూమి ఉన్నవారు, భూమి అంటే ధైర్యం, భూమి అంటే భరోసా, భూమి అంటే మనశ్శాంతి. యాదాద్రి, షాద్‌నగర్, సదాశివపేటలో మా వెంచర్లు ఉన్నాయి. గజం ధర: 6,999/- నుండి మొదలు. 8801085626 / 9652264926. NT-45376

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

TO-LET

★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ వంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000. NT-319405

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

WANTED

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్లు కావలెను. ఐదు సంవత్సరాల అనుభవం, Ameerpet చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. సంప్రదించవలసిన నెంబర్: 9246365655. NT-319249

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★Male & Female Wardens for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Salary & Accommodation. Qly.: Graduation, Age: 35-45 yrs. Ph: 8106841115, 040-40042250. NT-1433

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319415-All

CHANGE OF NAME

★I, JOGADHENU RAGHU RAM, S/o. Jogadhenu Kodanda Ramaiah, R/o. Block E, Flat 2302, Aparna Sarovar Zenith, Nallagandla, Hyderabad-500 019, Telangana, have Changed My Minor Daughters Name from RAMA SHRIYA JOGADHENU Aged 15 years to SHRIYA JOGADHENU forever. NT-8350

LOST

★I, TUMMALA SAROJINI, W/o. Sheshagiri Rao, R/o. Himayath Nagar, Hyderabad, TS. Lost My Original Will Deed Document No. 130/1995, SRO Gudiwada, while traveling. If found, please Cont: 9949347276. NT-319342

★I, B.E. NAVODAYA KUMAR, S/o. Late B.J.B. Prabhakar Rao, R/o. H.No. L.I.G. B-07, Dr. A.S.Rao, Opp. Axis Bank, ECIL Post, Hyderabad-500 062, T.S. have Lost My Original Passport bearing No. G5763881 while resettling the house. If found by anyone, pls. Call: 9440938775. NT-319801

★I, RACHA SRINIVAS RAO, S/o. R. Niranjan Kumar, R/o. Flat No. 102, Avanti Mansion, B Lane, D.D. Colony, Hyderabad-500 013, Telangana State. I Lost My Original Passport bearing No. L7176394, while travelling in MMTS Train from Vidyanagar to Secunderabad. In this regard I lodged a complaint in Railway Police Secunderabad and a Case in Crime No. 521/2023. If anybody found, pls. Cont: 9908123455. NT-311053

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గద్దను కాపాడిన ఇన్‌స్పెక్టర్

రెడ్‌హిల్స్ ఏడుగుళ్ల ఆలయం రోడ్డులో మాంజా తగిలి తీవ్రంగా గాయపడిన గద్దను కాపాడారు హబీబ్‌నగర్ ఇన్స్పెక్టర్ రాంబాబు. మాంజాను తొలగించి.. ప్రథమ చికిత్సను చేసిన అనంతరం గద్దను జూ సంరక్షణ అధికారులకు అందజేశారు.

-మెహిదీపట్నం జనవరి 18

జపాన్ బృందం బల్దియా సందర్శన

సిటీబ్యూరో, జనవరి 18(నమస్తే తెలంగాణ): జీహెచ్ ఎంసీని గురువారం జపాన్ ప్రతినిధుల బృందం సందర్శించింది. వారి అధ్యయనంలో భాగంగా ఎనిమిది మందితో కూడిన బృందానికి కమిషనర్ రోనాల్డ్ రాస్ స్వాగతం పలికారు. జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న విధానాలు, సంస్కరణలను వారికి కమిషనర్ వివరించారు. ఆ తర్వాత సీడీఎంఏ కార్యాలయాన్ని జపాన్ బృందం సందర్శించింది. ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ) రాష్ట్రంలో అమలు చేయబడిన ఎఫ్ఎస్ఎస్ఎం సంస్కరణల గురించి వారికి వివరించారు.

ఆ లైసెన్స్‌లు లేకుండానే..

బంజారాహిల్స్, జనవరి 18: నిబంధనలను ఉల్లంఘిస్తున్న 6 పబ్స్ నిర్వాహకులపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌లోని కొన్ని పబ్స్‌లో మోతాదుకు మించి శబ్ద కాలుష్యం కలిగించేలా.. మ్యూజిక్ ప్లే చేస్తున్నారన్న ఫిర్యాదులు అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. నిర్దేశిత ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు నగర పోలీసులు జారీ చేసే అమ్యూజ్‌మెంట్ లైసెన్స్‌లు లేకుండానే 6 పబ్స్‌లో మ్యూజిక్ నడిపిస్తున్నారని తేలింది. దీంతో జూబ్లీహిల్స్ రోడ్ నం 36లోని క్లబ్ రోగ్ , జెనా పబ్, ఫోర్జ్, హోలో కాక్‌టెయిల్, ఫ్యాట్ పీజియన్, జూబ్లీహిల్స్ రోడ్ నం 10లోని జీరో ఫార్టీ పబ్ తదితర పబ్స్ యజమానులతో పాటు మేనేజర్ల మీద ఐపీసీ 188, 290తో పాటు సెక్షన్ 15 ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్, 21/76 సీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

దైవ దర్శనం చేసుకొని..

దుండిగల్, జనవరి 18: దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి వెలిమల గ్రామానికి చెందిన నర్సింహులు (40) అదే గ్రామానికి చెందిన మన్నె కృష్ణ కుటుంబంతో కలిసి కొమరవెల్లి దర్శనానికి బుధవారం తన కారులో వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా, దుండిగల్ సమీపంలో గురువారం సాయంత్రం రింగురోడ్డుపై కారు యాక్సిల్ విరిగిపోయింది. అదుపు తప్పిన కారు..డివైడర్‌ను ఢీకొని.. పల్టీలు కొట్టింది. డ్రైవింగ్ సీట్లో ఉన్న నర్సింహులు అక్కడికక్కడే మృతి చెందాడు.

వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో..

అమీర్‌పేట్, జనవరి 18 : ఎర్రగడ్డ పై ఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి చనిపోయింది. సనత్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలోని లేడీస్ హాస్టల్‌లో ఉంటున్న సునీత (26), నిజాంపేటకు చెందిన హన్సిలి (25) స్నేహితులు. గురువారం వీరిద్దరూ ద్విచక్ర వాహనంపై ఎర్రగడ్డ పై ఓవర్‌పై మీదుగా వెళ్తుండగా, వెనుక నుంచి వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. సునీత కిందపడగా, ఆర్టీసీ బస్సు ఆమె పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

ఇద్దరు నిందితుల అరెస్టు

మణికొండ, జనవరి 18: పని చేస్తున్న యజమాని ఇంటికే కన్నం వేసిన ఇద్దరు నిందితులను నార్సింగి పోలీసులు గురువారం పట్టుకున్నారు. నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఫీల్ గుడ్ హోమ్స్‌లో నివాసముంటున్న రాధాకృష్ణ ఇంట్లో దొంగతనం జరిగింది. ఆయన వద్ద పని చేస్తున్న కల్లపల్లి సుధాకర్, అలవర్తి రవిని నిందితులుగా గుర్తించిన పోలీసులు.. అరెస్టు రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ. 10.35 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు

రామంతాపూర్, జనవరి 18 : కుక్కలదాడిలో ఓ చిన్నారి గాయపడింది. హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రాంరెడ్డి నగర్‌లో చిన్నారి కృతిక ఇంటి ముందు తోటి పిల్లలతో ఆడుకుంటుండగా, కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నట్లు బా